www.akshratimes.com
తెలుగు దినపత్రిక
అక్షర టైమ్స్
మా అక్షరం ప్రజల పక్షం
కర్నూలు, నంద్యాల జిల్లా
వైయస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లా



# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**నంద్యాల,మార్చి14.అక్షర టైమ్స్:-** జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సమన్వయకర్త పిడతల సుధాకర్, జనసేన నాయకులు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి రవి, సుధా మోహన్ రెడ్డి, సింహాసనం నగేష్ , సురేష్ చౌదరి ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేసి జనసేన నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ సమన్వయకర్త పిడతల సుధాకర్ మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావ దినోత్సవం తమకెంతో పండుగరోజనీ 13 సంవత్సరాల క్రితం పార్టీ పెట్టిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఒక్కడిగా మొదలై నేడు ఆయన కోసం రెండు తెలుగు రాష్ట్రాల్లో జనసేన నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు తోడుగా ఉంటూ ఆయనను తాము డిప్యూటీ సీఎంగా చూడడం తమకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ప్రజా శ్రేయస్సు కొరకు, నిరంతరం ప్రజల సమస్యలను తీర్చే తమ అభిమాన నటుడుకి, నాయకునికి ఒక అభిమానిగా ఉండడం తమ అదృష్టమన్నారు.తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఉపముఖ్యమంత్రి స్థానంలో ఉంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో తీసుకెళ్తున్నాడన్నారు. ఎన్నో గ్రామాలలో రోడ్లు వేస్తూ గ్రామాలను అభివృద్ధి బాటపై నడిపిస్తున్న తమ నాయకుడికి ఎప్పుడు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ్ శీను, రెడ్ రోజు కృష్ణ, వెంకటేష్, శంకర్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

# కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి వేడుకలు నిర్వహించిన సిపిఎం

**- పోరాడితే పోయేదేమీలేదు**

**- బానిస సంకెళ్లు తప్ప అన్నమహనీయుడు కారల్ మార్క్స్**

**బ్రహ్మంగారిమఠం,మార్చి14.అక్షర టైమ్స్:-** ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్ళ తప్ప అని నినదించిన కార్ల్ మార్క్స 143 వ వర్ధంతి ని బ్రహ్మంగారి మఠంలోని సుందరయ్య భవనంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం మండల కార్యదర్శి గండి సునీల్ కుమార్ మాట్లాడుతూ. ప్రపంచ కార్మిక వర్గానికి దిశానిర్దేశం చేసిన వ్యక్తి కార్ల మార్క్స అని ప్రపంచవ్యాప్తంగా కార్మికులు పెట్టుబడిదారులు కలగలిపి చదివిన పుస్తకం దాస్ కాపిటల్, సామ్రాజ్యవాద దేశాలు తీవ్రంగా వ్యతిరేకించే కార్ల్ మార్స్ ని సామ్రాజ్యవాద దేశాలు ఆర్థికంగా అతలాకుతలమౌతున్న నేపథ్యంలో దాస్ కాపిటల్ గ్రంథాన్ని చదివారని అందులో పెట్టుబడిదారీ వర్గం ఎలా అంతమవుతుందో చదివి తద్వారా తమ అభివృద్ధికి ఏమైనా మార్గాలు ఉన్నాయా అని శోధించారని అటువంటి మహోన్నత వ్యక్తి కార్ల్ మార్క్స అనివారు



కొనియాడారు. ఒక్కొక్క దేశ స్వాతంత్ర్యం కోసం ఒక్కొనాయకుడు పోరాటం నిర్వహించి జాతిపితగా ఆవిర్భ వించారని కానీ కార్మికవర్గానికి ఏకైక జాతిపిత కారల్ మార్క్స అని వారన్నారు. పెట్టుబడి శ్రమ విలువ కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారీ వర్గం కార్మికవర్గన్ని ఎలా దోచుకుంటుంది. పేద దేశాలను సామ్రాజ్యవాద దేశాలు ఎలా తమ గుప్పిట్లో పెట్టుకుంటాయి అనేక అంశాలు 185 సంవత్సరాల క్రితమే ఆయన రచనల ద్వారా ప్రపంచానికి తెలియజేశారన్నారు. ప్రపంచంలో పెట్టుబడిదారి వర్గాన్ని కూల్చి కార్మికవర్గం రాజ్యాధికారం ఎలా సాధించాలో ఆయన ఎప్పుడో సూచించారని నేడు కార్మిక వర్గం ఆయన చూపిన బాటలోనే నడుస్తున్నాయని వారన్నారు. లెనిన్, స్టాలిన్, మావో, చగువెరా, చావేజ్, ఇలాంటి ప్రపంచ గుర్తింపు పొందిన నేతలు ఆయన చూపిన బాటలోనే నడిచారు. మనదేశంలో పెట్టుబడిదారీ వర్గం కార్మిక వర్గంతో పాటు సామాన్య ప్రజానీకం యొక్క హక్కులను ఎలా కాల్ రాస్తుందో మనం నేడు ప్రత్యక్షంగా చూస్తున్నామని వారు తెలిపారు. దేశంలో మోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి విధానాలను వేగవంతం చేస్తుందని తద్వారా కార్మిక వర్గంతో పాటు సామాన్య ప్రజానీకాన్ని బానిసలుగా తయారు చేస్తుందని దీని వ్యతిరేకంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు తెలిపారు. కార్మిక హక్కులను చట్టాలను సాధించుకోవడం కోసం నిలబెట్టడం కోసం నేడు కారల్ మార్క్స స్ఫూర్తితో ఉద్యమించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సాన గోవింద్, సన్న బోయిన హరి, ఎర్రంపల్లి అజయ్, సిపియం నాయకులు చిన్నప్ప, శీను, రాహుల్, అరవింద్ లు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన భాగవత సప్తాహ పఠనం







**- సభ్యులందరికీ ఘన సన్మానం**

**బ్రహ్మంగారిమఠం,మార్చి14.అక్షర టైమ్స్:-** వైఎస్ఆర్ కడప జిల్లా బి మఠం మండలం బ్రహ్మం సాగర్ సమీపం శ్రీ శ్రీ శ్రీ అవ దూత యోగీంద్ర నారాయణరెడ్డి స్వామి 112 ఆరాధన సందర్భంగా ఈ నెల 8 నుంచి శనివారం 14 తేదీ వరకు నిర్వ హించిన భాగవత సప్త హ పఠనం విజయ వంతంగా ముగిసింది. ఆలయం చుట్టూ మహిళల చే ఓం నమో భగవతే వాసు దేవాయ అంటూ కలశ.ప్రదర్శనం నిర్వ హించారు తర్వాత బ్రహ్మంసాగర్ లో భాగవత పండితులు, మహిళలు తదితరులు అవ బృత స్నానం నిర్వ హించారు. భాగవత పండి తులకు భాగవత సప్తాహ పఠనం నిర్వాహకులు అయిన బొమ్మ వీర గోపాల్ రెడ్డి గారు భాగవత పఠణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా బొమ్ము వీరగోపాల్ రెడ్డి మాట్లాడుతూ నారాయణరెడ్డి స్వామి 112 వ ఆరాధన మహోత్సవాలను పురస్కరించుకొని, ఈ దేవాలయము నందు భాగవత సప్తాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయదలచి నేను పిలిచిన వెంటనే పులివెందుల, కర్నూలు, బద్వేలు, పెద్ద చీయ పాడు రెడ్డి పల్లె, సావిశెట్టిపల్లె, చిన్నయ్య గారి పల్లె తదితర ప్రాంతాల నుంచి వివిధ పండితులు మేధావులు తరలివచ్చి ఈ బృహత్ కార్యక్రమాన్ని ఎనిమిది రోజులపాటు అత్యద్భుతంగా చదివి భక్తులకు వినిపించి లోకం అంటే ఏమిటో తెలియజేసి ఈనాడు జరిగే ప్రతి అంశాన్ని ఆనాడు భగవద్గీతలో గాని, భాగవతంలో కానీ అనేక అంశాలను పొందుపరిచి చెప్పారని, కళ్లకు కనిపించే లాగా భాగవతాన్ని చదువుతూ, అర్థాన్ని ప్రజలకు తెలియజేసిన నిష్ణాతులైనటువంటి, పెద్దలందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమం లో సమాజం అధ్యక్షులు వంగా నారాయ రెడ్డి, ఆగడూరు రఘు రామిరెడ్డి, పల్లే రమణారెడ్డి, రాయల సీమ భాగవత భక్త సమాజం మీడియా ఇంచార్జ్ యాగంటి బాల కృష్ణారెడ్డి, మురుకుటి చిన్న గురువిరెడ్డి, రిటైర్డ్ తెలుగు పండితులు రామిరెడ్డి, ఉపాధ్యాయుడు నారాయణస్వామి, శివనారాయణ రెడ్డి, వీర గోపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి చంద్ర శేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, రామకృష్ణారెడ్డి, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన మేధావులు పెద్దలు మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**నంద్యాల,మార్చి14.అక్షర టైమ్స్:-** ప్రజలకోసం,సమాజంలో మార్పుకోసం పుట్టిన పార్టీ జనసేన పార్టీ,కేవలం సినీ ప్రపంచంలో కాకుండా నిజజీవితంలో సైతం ప్రజల సేవ కోసం ఆర్తపడే నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని నంద్యాల జనసేన నాయకులు భవనాసి శ్రీనివాసులు ( వాసు ) పేర్కొన్నారు.నంద్యాల పట్టణం పద్మావతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయం లో జనసేన నాయకులు భవనాసి వాసు ఆధ్వర్యంలో జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా జెండాను ఆవిష్కరించి ,జన సైనికులు,వీర మహిళల సమక్షంలో భారీ కేకు కట్ చేశారు.అంతకు ముందు సి ప్రథమ నందీశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి,పరివర్తన లైఫ్ సెంటర్ లో విద్యార్థులకు అన్నదానం చేశారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశములో భవనాసి శ్రీనివాసులు ( వాసు ) మాట్లాడుతూ జనసేన పార్టీ 13 వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు నిర్వహించడం గర్వంగా ఉందన్నారు.ప్రజలకోసం,సమాజంలో మార్పు కోసం జనసేన పార్టీ ఉద్భవించిందన్నారు.ప్రజల సమస్యలు,రైతు సమస్యలు,యువత ఆశయాలు తో పాటు ప్రజల శ్రేయస్సుకోసం ప్రత్యామ్నాయ పార్టీ నీ పవన్ కళ్యాణ్ తీసుకొచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారన్నారు.సినిమాలోనే కాకుండా నిజజీవితంలో సైతం ప్రజలకోసం నిలబడి ప్రజల నాయకుడిగా ఆదరణ పొందుతున్నారన్నారు.ఆయన చెప్పిన మాటలు ప్రతి ఒక్కరు పాటిస్తున్నామన్నారు.రాజకీయాలు పదవులకోసం కాదు సేవ కోసం అని నిరూపించారన్నారు.జనసేన పార్టీ పెట్టి న 13 ఏళ్లలో ఎన్నో అవమానాలు పడినా ,కార్యకర్తల కష్టాలను కళ్ళారా చూసి జనసేన పార్టీ నీ ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారన్నారు.పవన్ కళ్యాణ్ ఆలోచనలు,సిద్ధాంతాలు ముందుకు తీసుకొని పోతామన్నారు.జనసేన ఉద్యమి కార్యక్రమం ఈ నెల 17 వరకు కొనసాగుతుందని,ఇంకా ఎవరైనా మెంబర్ షిప్ తీసుకొని వారికి మంచి అవకాశం అన్నారు. మారాసు గురు బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ సేవా భావాలు ప్రజల్లోకి తీసుకొని వెళ్ళడమే మా లక్ష్యం అన్నారు.జనసేన పార్టీ ఉద్యమీ ఫిబ్రవరి 16 న మొదలు పెట్టామని మార్చి 10 వరకు ఉండేదని అభిమానుల కోరిక మేరకు మార్చి 17 వరకు కొనసాగుతుందన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి జనసేన పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు.పిఠాపురం లో ఆయనకు వచ్చే జీతం సైతం పేద ప్రజలకు అందించిన మహనీయుడన్నారు.రోడ్లు,పల్లె బాట,అడవి తల్లి బాట తో ముందుకు సాగుతున్నారన్నారు.దండు మురళి మాట్లాడుతూ దేశంలో కనివిని ఎరుగని రీతిలో రాజకీయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.ఎన్నికల్లో పోటీ చేసిన స్థానాల్లో నూటికి నూరు శాతం విజయం సాధించిన పార్టీ ఒక్క జనసేన పార్టీ అని గుర్తు చేశారు.ప్రజాసేవలో పవన్ కళ్యాణ్ ముందుకు సాగిపోతున్నారని అన్నారు.జన సైనికులు సంస్థాగత ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని ,మరో సారి చరిత్ర సృష్టిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.రాము మాట్లాడుతుకుల మతాలకు అతీతంగా,భాషలను గౌరవించడం,సంస్కృతి,సంప్రదాయాలు కాపాడడం,అవినీతి పై రాజీలేని పోరాటం,పర్యావరణ ,పరిరక్షణ,అభివృద్ధి,ప్రత్యతని విస్మరించి జాతీయ వాదం ,విలువలతో కూడిన రాజకీయం చేయడమే జన సేన పార్టీ లక్ష్యం అన్నారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను విస్మరించకుండా అభివృద్యే ధ్యేయంగా చేస్తున్నారని అన్నారు.రాజకీయాల్లో జవాబుదారీ తనంగా స్పందించే నాయకుడిగా పేరు తెచ్చుకున్నారన్నారు.అనంతరం జనసైనికులకు,విరమహీళలకు అన్నదానం చేశారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు ,అభిమానులు , కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఒక్క రూపాయికే కడుపు నిండా కమ్మని భోజనం అందించడం అద్భుతం



**- ఎంతో మందికి ఆదర్శ ప్రాయమని అభినందించిన నంద్యాల బ్లడ్ నిర్వాహకులు బ్లడ్ అచ్చు**

**నంద్యాల,మార్చి14.అక్షర టైమ్స్:** నంద్యాల నియోజకవర్గంలోని గడిచిన నాలుగు నెలల నుండి నంద్యాల వాసి ప్రముఖ వ్యాపారవేత్త,సామాజికవేత్త గోళ్ళ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు,ఆర్థిక సహాయ సహకారాలు,కౌలు రైతులను ఆదుకోవడం, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ప్రతి నెల 2000 వేల ఆర్థిక సాయం అందించడం,నిరుద్యోగులకు నిరుద్యోగ వికాస భృతి అందించడం,జర్నలిస్టులకు ఆర్థిక భరోసా, ఒక రూపాయికే పుల్కాలు,కలర్ రైస్, కర్రీ, ఒక్క రూపాయికే జొన్న రొట్టె,పప్పు, ఒక్క రూపాయికే కడుపు నిండా కమ్మని భోజనం అందించడం లాంటి పలు సేవా కార్యక్రమాలకు గడిచిన నాలుగు నెలల నుండి తాను గమనిస్తున్నానని ఈరోజు తన సొంత పనిమీద వెళుతూ ఒక్క రూపాయికే భోజనం అందిస్తున్న గోళ్ళ రాజేష్ ఫుడ్ పాయింట్ వద్దకు వచ్చినటువంటి నంద్యాల బ్లడ్ నిర్వహకులు బ్లడ్ అచ్చు మరియు వారి సిబ్బంది ఒక్కరుపాయికే భోజనం అందిస్తున్నటువంటి విషయం తెలుసుకొని చాలా సంతోషం వ్యక్తం చేశారు. అక్కడ భోజనం చేస్తున్న కొంతమందితో స్వయంగా బ్లడ్ అచ్చు మాట్లాడి వారు భోజనం బాగుందని చాలా రుచిగా ఉందని చెప్పడంతో బ్లడ్ అచ్చు సంతోషం వ్యక్తం చేసశారు.ఈ సందర్భంగా నంద్యాల బ్లడ్ నిర్వహకులు బ్లడ్ అచ్చు మాట్లాడుతూ నంద్యాల జిల్లా హెడ్ క్వార్టర్ గా ఉన్న నేపథ్యంలో ఎంతో మంది తమ సొంత పనుల నిమిత్తం నంద్యాల కి వస్తూ ఉంటారు అటువంటి వారికి కేవలం ఒక్క రూపాయి కమ్మని కడుపునిండా భోజనం అందించడం చాలా సంతోషకరమని ఇలాంటి సేవా కార్యక్రమాలు ఎన్నో ఇప్పటికే గోళ్ళ రాజేష్ 4 నెలల నుండి నిరంతరంగా కొనసాగించడం చాలా అభినందించ తగ్గ విషయమని, ఇది సేవా కార్యక్రమాలు ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని బ్లడ్ అచ్చు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాంద్ బాషా, కలాం, నాగమ్మ, నంద్యాల బ్లడ్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రేపు విద్యుత్ సరఫరాలో అంతరాయం



**ఆదోని,మార్చి14.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణ ప్రాంతం నందు రేపు ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ డి ఈ ఈ పురుషోత్తం శనివారం మీడియా సమావేశంలో తెలిపారు. పట్టణంలోని ఇండోర్ స్టేడియం సబ్ స్టేషన్ పరిధి మరమ్మత్తులలో భాగంగా మున్సిపల్ మెయిన్ రోడ్, ఎస్ కే డి కాలనీ, మహాత్మా గాంధీ నగర్ ప్రాంతాలలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి విద్యుత్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు.

## తస్లీమా కు అభినందలు తెలిపిన:- ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని,మార్చి14.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణ ప్రాంతానికి చెందిన తస్లీమా సోదరి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి.రెండు గోల్డ్ మెడల్ సాధించిన తస్లీమాకు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలుపుతూ తస్లీమాకు శాలువా కప్పి పూలమాలతో సన్మానం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మాట్లాడుతూ. యోగి వేమన విశ్వవిద్యాలయం నుండి జర్నలిజం లో రాష్ట్ర గవర్నర్ చేతుల మీద స్వర్ణ పతకం పొందిన సోదరి ఎస్. కే తస్లీమాకు రాబోయే రోజుల్లో మరిన్ని రాష్ట్ర గోల్డ్ మెడల్ ఎన్నోసాధించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి పేర్కొన్నార. అదే విధంగా ఒక అమ్మాయి అయి ఉండి కూడా ఎంతో కష్ట పడి ఎన్నో రాత్రులు నిద్ర వదులు కొని ఈరోజు 2 గోల్డ్ మెడల్ లు సాధించటం దీనికి సహకరించిన తల్లిదండ్రుల కృషి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా మైనారిటీ సమాజం లో ఉన్న బాలికలను ప్రతి ఒక్కరు చదివించాలని ఆకాంక్షించారు. అదే విధాశీగా మీ గళాన్ని మహిళల అభ్యున్నతికి మరియు సమాజం లో జరుగుతున్నటువంటి అన్యాయాలాపై మీ కలం తో పోరాడాలని నా ఆకాంక్షాన్ని తెలిపారూ. ఈ కార్యక్రమంలో తస్లీమా కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయి ఆసియన్ గేమ్స్ లో లోక్రోస్ పోటీలో గోల్డ్ మెడల్ సాధించిన హుస్సేన్



**ఆదోని,మార్చి14.అక్షర టైమ్స్:-** కోసిగి మండలం పరిధిలో దొడ్డిబెళగల గ్రామానికి చెందిన హుస్సేన్ అంతర్జాతీయ సౌదీ అరేబియాలో ఇటీవల నిర్వహించిన ఆసియన్ గేమ్స్ లో కర్నూలు జిల్లా, దొడ్డి బెలగల్ గ్రామానికి చెందిన యువకుడు హుస్సేన్ అద్భుత ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ స్థాయిలో మన ప్రాంతానికి గర్వకారణంగా పేరు ప్రతిష్టాలు తెచ్చిన హుస్సేన్ కు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసి ఆది కృష్ణమ్మ హుస్సేన్ కు శాలువా కప్పి సన్మానం చేసి ఈ సందర్భంగా గుడిసిఆది కృష్ణమ్మ మాట్లాడుతూ. ఆసియన్ గేమ్స్ నిర్వహించిన లాక్రోస్ పోటీలలో అసాధారణ ఆటతీరుతో గోల్డ్ మెడల్ సాధించి. కోసిగిమండలం దొడ్డి బెలగల్ గ్రామాని,కర్నూలు జిల్లా పేరు ప్రపంచానికి వినిపించాడు. గ్రామీణ ప్రాంతం నుండి అంతర్జాతీయ స్థాయి వరకు ఎదిగిన హుస్సేన్ కు అభినందనలు తెలిపింది.ఈ సందర్భంగా హుస్సేన్ మాట్లాడుతూ ఈవిజయం నేటి యువతకు గొప్ప ప్రేరణ. సరైన పట్టుదల, లక్ష్యం ఉంటే ప్రపంచ వేదికలపై కూడా విజయాలు సాధించవచ్చని హుస్సేన్ నిరూపించాడు. క్రీడాకారులను ప్రోత్సహిస్తే మన యువత ప్రపంచ స్థాయిలో దేశానికి కీర్తి తీసుకురాగలరని ఈ విజయం స్పష్టంగా చెబుతోంది ని పేర్కొన్నారు. దొడ్డి బెళగల్ గ్రామ ప్రజలు హుస్సేన్ కుహృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి దేశానికి, రాష్ట్రానికి, కర్నూలు జిల్లాకు మరింత గౌరవ పేరు ప్రతిష్టాలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్న.దొడ్డి బెళగల్ గ్రామ ప్రజలు.

## కూటమిని ఇంకా 25 సంవత్సరాలు ఎవరు విడగొట్టాలేరు : ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి



**ఆదోని,మార్చి13.అక్షర టైమ్స్:-** ఆదోని పట్టణం నందు ఆదోనిలో ఎన్డీఏ కూటమిని విడగొట్టాలని వైఎస్ఆర్సిపి కుట్ర పన్నిందని ఎమ్మెల్యే పార్థసారథి ఆరోపించారు. సాయికుమార్ అనే జనసేన కార్యకర్త సోషల్ మీడియాలో మాట్లాడిన మాటలకు గంట వ్యవధి లోనే రెస్పాండ్ అయ్యి సాయికుమార్ అనే జనసేన కార్యకర్త దగ్గరికే ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వెళ్లి జనసేన నాయకుల కష్టనష్టాలు తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి మీడియా లో మాట్లాడుతూ. జనసేన పార్టీ కార్యకర్తలకు ఎటువంటి లోటు కలగకుండా చూసుకుంటానని, అసంతృప్తి ఉన్న కార్యకర్తలను ఒక్కొక్కరిని కలుస్తానని, జనసేన పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూసుకునే బాధ్యత నాది అని హామీ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ఇంకా 25 సంవత్సరాల పాటు కొనసాగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కోరుకుంటున్నారని తెలిపారు. కూటమిని విడగొట్టాలని చూస్తున్న వైఎస్సార్సీపి కుట్రను కూటమి కార్యకర్తలు తిప్పి కొడతామని ఎమ్మెల్యే పార్థసారథి మీడియా సమావేశంలో వెల్లడించారు. ఆదోనిలో కూటమి కలిసున్నన్నంతకాలం మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి ఎమ్మెల్యే కాలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తూరు సుబ్బరాయునిలో అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష విరాళం

**- ఆలయ ఈవో యం.రామక్రిష్ణ**



**పాణ్యం,మార్చి14.అక్షర టైమ్స్:-** ప్రముఖ శైవక్షేత్రం లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవమైన పాణ్యం మండలం ఎస్.కొత్తూరు గ్రామంలో వెలిసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి దేవస్థానం నందు భక్తుల సౌకర్యార్థం నిర్మిస్తున్న అతిథి వసతి గృహ నిర్మాణమునకు ఒక లక్ష రూపాయలు శనివారం భక్తులు విరాళంగా సమర్పించినట్లు ఆలయ ఈవో యం.రామక్రిష్ణ తెలిపారు. నంద్యాల నూనెపల్లెకు చెందిన కే. చంద్రమౌళి, నాగలక్ష్మి దంపతులకు శ్రీ స్వామివారు ఇంటి ఇలవేల్పు కావడంతో మొక్కుబడిగా 1 లక్ష విరాళంగా సమర్పించారు. వారికి ఆలయ మర్యాదతో అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించి, శాలువాలు, పూలమాలలు, శేషవస్త్రంతో ఘనంగా సత్కరించి, కంకణ ధారణ, ప్రసాదము, స్వామివారి చిత్రపటమును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మిలిటరీ సుబ్బారెడ్డి, ప్రధాన అర్చకులు సురేష్ శర్మ, నారాయణ శర్మ, ఆలయ సిబ్బంది సుబ్బారెడ్డి, నాగేశ్వరరావు, దాతల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!









వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.



ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకోండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకోండి.

# నంద్యాల జిల్లాలో మిన్నంటిన జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవ సంబరాలు



## – వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్" గర్జనతో మారుమోగిన వేదిక



**నంద్యాల,మార్చి14.అక్షర టైమ్స్:–** నంద్యాల జిల్లా జనసేన పార్టీ కార్యాలయం నందు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాల జనసేన నాయకులు రాచమడుగు చందు, సుందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. వీరమహిళల "జై జనసేన, జై పవన్ కళ్యాణ్ "గర్జనతో మొదలైన వేడుకలు.జనసైనికులు ,నాయకులు వీరామహిళలు కేక్ కటింగ్ చేసుకొని, మిఠాయి పంచుకొని ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు రాచమడుగు చందు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర రాజకీయలో మార్పు, సమాజశ్రేయస్సు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి కోసం ఏర్పడిన పార్టీ జనసేన పార్టీ, పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు ఉపిరిగా మర్చికొని సమాజ శ్రేయస్సు కోసం పనిచేస్తున్న ప్రతి జనసైనికుడికి, వీరమహిళలకు, నాయకులకు అభినందనలు తెలిపారు. నంద్యాల జిల్లా జనసేన పార్టీ బలోపేతానికి రాచమడుగు సోదరులు మరింత బలంగా కృషి చేస్తాం అనీ అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పలు సేవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో దేవనగర్ జనసేన నాయకులు రాచమడుగు రాంబాబు, సంజీవరాయుడు,శివశేఖర్,హరిజనవాడ నాయకులు ఠాగూర్,సుంకన్న,చిన్న,సర్దార్ రవి, ఫరూక్ సయ్యద్,ఫయాజ్,దుర్గ ప్రసాద్ వీరామహిళాలు తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాలలో రెండు రోజుల టీవీ టెక్నీషియన్ శిక్షణా శిబిరం ప్రారంభం

– ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ సహకారంతో

– శిక్షణ శిబిరం ప్రారంభించిన డాక్టర్ రామకృష్ణారెడ్డి ,డాక్టర్ రవి కృష్ణ

– టీవీ టెక్నీషియన్స్ సద్వినియోగం చేసుకోవాలి

– మధుసూదన రెడ్డి,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు

– నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ నిర్వహణలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నిపుణులు సయ్యద్ ఇక్బాల్



**నంద్యాల,మార్చి14.అక్షర టైమ్స్:–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో, అమరావతి ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ సహకారంతో,నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ నిర్వహణలో శనివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల స్వామి వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా టివి టెక్నీషియన్లకు రెండు రోజుల సాంకేతిక శిక్షణా తరగతుల శిబిరం ఘనంగా ప్రారంభమైంది.ఈ సందర్భంగా రాష్ట్ర ఎలక్ట్రానిక్, టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న నిపుణులు సయ్యద్ ఇక్బాల్ అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజలను చేసి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ముందుగా టీవీ ని కనుగొన్న బైర్డ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ టీవీ సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను తెలుసుకోవడం ద్వారా తమ నైపుణ్యాలను పెంచుకోవడానికి టీవీ టెక్నీషియన్ కి ఇది గొప్ప అవకాశం అన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక నైపుణ్య శిక్షణ పొంది టీవీలు రిపేర్ కి వచ్చినప్పుడు లోపం ఎక్కడుందో సరిగా గుర్తించి, సత్వరమే తయారు చేసి ఇవ్వడం ద్వారా టెక్నీషియన్స్ పై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందన్నారు. టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ సభ్యుల కుటుంబాలకు మల్టీ స్పెషాలిటీ వైద్య శిబిరం నిర్వహిస్తామని, వారి సంక్షేమానికి, అభివృద్ధికి స్థానిక మంత్రివర్యులు ఎన్.ఎం.డి.ఫరూక్ దృష్టికి తీసుకువెళ్లి ప్రభుత్వ సహకారం అందేలా కృషి చేస్తామన్నారు. టీవీ టెక్నీషియన్స్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన రెడ్డి, నంద్యాల జిల్లా సంఘం అధ్యక్షులు కన్నయ్య మాట్లాడుతూ ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలో ముందుగా కర్నూలు, నంద్యాల జిల్లాలలో ప్రారంభించడం సంతోషకరమన్నారు. శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణులు సయ్యద్ ఇక్బాల్ మాట్లాడుతూ టెలివిజన్ లు ఎప్పటికప్పుడు కొత్త సాంకేతికతతో రూపాంతరం చెందుతున్నాయని తదనుగుణంగా వాటి గురించి అవగాహన పెంచుకోవడం ప్రతి టీవీ టెక్నీషియన్ కి ఎంతో అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీవీ టెక్నీషియన్ అసోసియేషన్ అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి,శిక్షణ ఇస్తున్న సాంకేతిక నిపుణులు సయ్యద్ ఇక్బాల్,రాష్ట్ర అసోసియేషన్ కోశాధికారి రామకృష్ణారెడ్డి, నంద్యాల జిల్లా టీవీ టెక్నీషియన్ సంఘం అధ్యక్షులు కన్నయ్య, నంద్యాల టౌన్ సంఘం అధ్యక్షులు జయపాల్,ఆడియో విజువల్ సాంకేతిక నిపుణులు వెంకటేశ్వర రెడ్డి,ఎస్.ఆర్.ఎం. విశ్వవిద్యాలయ ప్రతినిధి సాగర్, సందీప్, శివ యాదవ్, వీరా రెడ్డి, రహీమ్ బైగ్, ఎల్లా గౌడ్ , , జిల్లా నలుమూలల నుండి వచ్చిన రెండు వందల మంది పైగా టీవీ టెక్నీషియన్లు పాల్గొన్నారు.


పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..

# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యుమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

## డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..
# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :**మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

## ఆళ్ళగడ్డలో ఘనంగా
# జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**ఆళ్లగడ్డ,మార్చి14.అక్షర టైమ్స్:–** ఆళ్ళగడ్డ జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ ఆళ్ళగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మల్లయ్య ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మైలేరి మల్లయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ ఆవిర్భవించిన నాటి నుంచి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రజా పార్టీగా ఎదిగిందన్నారు. సమాజంలో న్యాయం, సమానత్వం, పారదర్శక రాజకీయాల కోసం జనసేన పార్టీ స్థాపించబడిందని ఆయన పేర్కొన్నారు. పార్టీ స్థాపన నుంచి ఇప్పటి వరకు జరిగిన పలు సంఘటనలను గుర్తు చేస్తూ, కార్యకర్తల అంకితభావం వల్లే పార్టీ బలంగా నిలబడిందని తెలిపారు.మార్చి 14వ తేదీ జనసైనికులకు, వీర మహిళలకు పండుగ రోజు అని ఆయన అన్నారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా కేంద్రాలు, నగరాలు, మండల కేంద్రాలు, హడల కేంద్రాలు మరియు పంచాయతీల్లో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. దేశంలోనే 2024 సార్వత్రిక ఎన్నికల్లో 100% స్ట్రైక్ లేట్ తో విజయం సాధించిన ఏకైక పార్టీ జనసేన పార్టీ అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అభిమానుల సమక్షంలో కేక్ కట్, అన్నా క్యాంటీన్ నందు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, సమాజానికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం జనసేన పార్టీ ప్రత్యేకత అని అన్నారు.ఆళ్ళగడ్డలో జనసేన పార్టీ భవిష్యత్తులో మరింత బలంగా ఎదిగి ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యకర్తలు ఐక్యంగా పనిచేసి పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ జమాల్ బాషా, వేముల కోటి, పశువుల నరేంద్ర యాదవ్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, దేవా ఆంజనేయులు, కొండపేట వీరయ్య, మైలారు శ్రీరాములు, బ్రహ్మేంద్ర కుమార్, గాంతి సుబ్బయ్య, రమణాచారి, బావికాడి గుర్రప్ప, ఆవుల జగదీష్, పోల రమేష్, జింక వెంకట స్వామి, రాటాల ప్రసాద్, ఆకుల నడిపి వెంకటసుబ్బయ్య, మెగా చైతన్య, దుర్వేసుల ప్రతాప్, సూర నరసింహులు, మంగమ్మగారి ప్రసాద్, మైలారు శ్రీనివాసులు, దేవ శ్రీనివాసులు, సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNER BY B.JAVEED BASHA Printed at M/S Aliya Publication, #7/235 - A Maniyar Street,Near Main Bazar,Tadipatri -515411,Anantapur District Andra Pradesh, Published at M/S Aliya Publication, #7/235-A Maniyar Street,Near Main Bazar Tadipatri - 515411 ,AnantapurDistrict,Andra Pradesh - 515411 EDITOR B.JAVEED BASHA RNI. NO : APTEL/2022/90211, Cell : 83339 79192 , 83339 75354 , E-mail : akshratimes@gmail.com